



# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

శుక్రవారం | 15 ఆగస్టు 2025 | 14 పేజీలు




## ఇటు ముంపు అటు ముప్పు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ తెగిన చెరువులు.. ప్రమాదకరంగా మరికొన్ని ■ వట్టివాగు ప్రాజెక్టు కుడి కాలువకు గండి ■ చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

■ ఇళ్లలోకి ప్రవేశించిన వరదనీరు ■ ఉప్పొంగిన వాగులు, వంకలు ■ వర్షం మిగిల్చిన నష్టం ■ వందలాది ఎకరాల్లో నీటమునిగిన పంటలు

■ చేలలో ఇసుక మేటలు ■ జిల్లాలో మూడు వేల ఎకరాల్లో పంట నీళ్లపాలు ■ నాట్ల దశలో వరి, పెరుగుదల దశలో పత్తికి తీవ్ర నష్టం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో రెండు రోజులుగా కుండపోత వర్షం కురిసింది. నిర్మల్ జిల్లాలో నామమాత్రంగా వర్షం కురియగా ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 93.2 మిల్లీమీటర్ల సగటు వర్ష పాతం నమోదైంది. భీమిని, కన్నెపల్లి, తాండూర్, బెల్లంపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల్లో రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలు నేలకూలడంతో పలు ప్రాంతాల్లో నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రహదారుల మధ్యలో ఉన్న కల్వర్టులపై నుంచి వరద నీరు ప్రవహించింది. కన్నెపల్లి మండలం పీపీ రావు ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో సాలిగాం గ్రామంలోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో వేల ఎకరాల్లో పత్తి, వరి పంటలు నీట మునిగాయి. చేన్లు కోతకు గురి కాగా, పత్తి మొక్కలపై ఇసుక మేటలు వేయడంతో రైతులు నష్టపోయారు.

9



## దిందా రైతుల అరెస్టు

■ పోడు రైతుల తరలింపు ఉద్రిక్తం ■ అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలింపు

■ కాగజ్‌నగర్‌లో అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు ■ ఆర్ఎస్పీ సహా పలువురు అరెస్టు

■ కౌటాల పోలీస్ తస్టేషన్‌కు తరలింపు ■ ఆర్ఎస్పీ అరెస్టుపై తీవ్రంగా స్పందించిన కేటీఆర్



## సుప్రీంలో కోవ లక్ష్మికి ఊరట

■ శ్యాం నాయక్ పిటిషన్‌ను కొట్టివేత

■ న్యాయమే గెలిచిందన్న ఎమ్మెల్యే..

■ బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



కడెం ప్రాజెక్టుపై కలెక్టర్ ఫోకస్



ఆమె వేదన.. ఆరణ్య రోదన.!







## రానున్న మూడు రోజులు
# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు
- ముంపు ప్రాంతాల్లో ప్రజలను తరలించాలి..
- ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్త పడాలి..
- విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో మంత్రి పొంగులేటి



**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రితో పాటు చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి విధుల్లో హాజరు కావాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జనజీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వర్షాల ప్రభావం, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, వరద ముప్పు ఉన్న ప్రదేశాలపై కలెక్టర్ల నుండి సమాచారం సేకరించారు. అవసరమైన రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడెం ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో స్థితిని ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, నీటి మట్టం పెరిగిన సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాల వారీగా తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందిని అప్రమత్తంగా ఉండమని ఆదేశించామని తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి, అవసరమైన చోట్ల వెంటనే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి, వర్షాల వల్ల ప్రభావితమైన ప్రజలకు తగిన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రక్త సరఫరా కొరత తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా ఈనెల 15 నుండి 21 వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, తక్షణ సహాయం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేశామని, ప్రజలు 9100577132 ద్వారా సమాచారాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. రహదారులు, వంతెనల వద్ద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పాపం ఎవరిది? రోడ్డు సౌకర్యం లేక గర్భిణీ నరకయాతన



**వాంకిడి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా.. ఇంకా అనేక గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ఈ పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో చౌపన్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గోధాపూర్ గ్రామంలో జరిగిన ఒక సంఘటన దీనికి నిలువెత్తు నిదర్శనం. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో హృదయాన్ని కదిలించే సంఘటన చోటు చేసుకుంది. చౌపన్ గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గోధాపూర్ గ్రామానికి చెందిన దేవ్ బాయి అనే గిరిజన మహిళ ప్రసవ వేదనతో బాధపడుతుంది. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించేందుకు గ్రామానికి సరైన రోడ్డు లేక..! గ్రామానికి అంబులెన్స్ రాలేక..! ఆమెను కుటుంబ సభ్యులు బైక్ పై కూర్చోబెట్టి కర్ర తేలి, గుంతలు, ఎత్తు పల్లాలు గల రోడ్డుపై నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించి అతికష్టం మీద గర్భిణీ మహిళను దొడ్డి గూడ గ్రామం వరకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి 108 అంబులెన్సులో వాంకిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రసవం అనంతరం మెరుగైన వైద్యం కోసం తల్లీబిడ్డలను మంచిర్యాల

**అంబులెన్స్ వెళ్లేందుకు దారేది.. అవస్థలు పడిన గర్భిణీ నాలుగు కిలోమిటర్లు బైక్‌పై ప్రయాణం**

వైద్యులు రెఫెర్ చేయగా కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బిడ్డ క్షేమంగానే ఉన్నా మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రోడ్డు సౌకర్యం లేకనే గర్భిణీ మహిళ తీవ్ర అవస్థలు ఎదుర్కొందని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను మరోసారి కళ్లకు కట్టింది. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నిత్యం ఇలాంటి ఇబ్బందులు పడుతున్నామని, కనీస సౌకర్యాల కోసం అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. స్వతంత్ర భారతంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వం ఈ విష యంపై దృష్టి సారించి గిరిజన తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు.



## వార్షిక పాస్ సదుయాపాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

జాతీయ రహదారుల సంస్థ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కల్పించిన వార్షిక పాస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ జాతీయ రహదారుల సంస్థ మంచిర్యాల పి.ఐ.యు. డిప్యూటీ మేనేజర్ (టెక్) హర్షకుమార్ గుప్తా, అధికారులతో కలిసి వార్షిక పాస్ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక రుసుము 3 వేల రూపాయలతో 200 ఉచిత టోల్ ప్రవేశాల అనుమతి సదుపాయాన్ని జాతీయ రహదారుల సంస్థ విడుదల చేసిందని, దేశంలోని జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేలపై వర్తించేలా ఈ నెల 15వ తేదీ నుండి అమల్లోకి రానుందని తెలిపారు. ఈ సదుపాయం సొంత వాహనాలకు ఎంతో ప్రయోజనకరమని, యాక్టివేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం కాలంలో 200 ట్రిప్పులు ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం ఉంటుందని, ఒక జత ఎంట్రీ, ఎగ్జిట్ ఒక ట్రిప్పుగా లెక్కించబడుతుందని, వాణిజ్యపరమైన వాహనాలకు ఈ సదుపాయం వర్తించదని తెలిపారు. ఈ వార్షిక పాస్‌ను రాజ్మార్గ్ యాత్ర మొబైల్ అప్లికేషన్, ఎన్‌హెచ్ఎఐ. వెబ్‌సైట్‌లో పొందవచ్చని, ఫాస్ట్ టాగ్ ధృవీకరించబడిన తరువాత వార్షిక పాస్ పని చేస్తుందని, రుసుము చెల్లించిన 2 గంటల లోపు సంబంధిత రిజిస్టర్ పాస్ టాగ్ అమల్లోకి వస్తుందని, ఫాస్టో ఉన్న పాత బాలెన్స్ నూతన విధానాలకు వర్తింపజేయదని తెలిపారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 18న లైసెన్స్డ్ సర్వేయర్లకు శిక్షణ

**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న ఉదయం 10 గంటల నుండి రెండవ బ్యాచ్ కోసం ఎంపిక చేయబడిన లైసెన్స్డ్ సర్వేయర్ల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఎస్.ఎస్.సి., విద్యార్హత, కమ్యూనిటీ సర్టిఫికెట్లు నిజ ప్రతులతో పాటు ఒక సెట్ నకలు ప్రతులతో సకాలంలో హాజరు కావాలని, సివిల్ సర్జన్‌చే జారీ చేయబడిన శారీరక ధృఢత్వ ధృవీకరణ పత్రాన్ని కూడా సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9676993237 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

## వట్టివాగు ప్రాజెక్టు
# కుడి కాలువకు గండి

**ఆసిఫాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలంలోని వట్టివాగు ప్రాజెక్టు కుడి కాలువకు భారీ గండి పడింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరిగి కొమ్మ్ముగూడ గ్రామ సమీపంలోని కుడి ప్రధాన కాలువకు 8.045 కిలో మీటర్ల వద్ద గండిపడి కాలువ నుంచి నీరు వృధాగా పోతున్నాయి. మరో రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున.. కాలువకు మరమ్మతులు చేయకుంటే మరింత కోతకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు కుడి కాలువకు గండి పడటంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చలికాలం పంటలకు సాగునీరు



అందించడం కష్టమవుతుందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గండి పడిన కాలువకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# మత్తడి వాగుకు మరమ్మత్తులు చేయించండి

**జన్నారం, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

కవ్వాలలోని రాముల చెరువులోకి వర్షం ద్వారా వచ్చే మత్తడి వాగు మరమ్మత్తులు చేయించాలని కోరుతూ మండలంలోని కవ్వాల గ్రామానికి చెందిన రైతులు ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ డిఇ వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చారు. వర్షం కొడతనే మత్తడి చెరువు ద్వారా మీరు రామలచెరువుకు చేరి పంటలు పండుతాయి అని మత్తడి భాగం నుంచి రాముల చెరువుకు నీరు వచ్చే కాలువ తగ్గిపోవడంతో నిరంత వృధా పోతుందని తక్షణమే మరమ్మత్తులు చేపించాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు సక్రు నాయక్, శ్రీనివాస్ నాయక్, పోచ గౌడ్ వెంకటేష్, మహమూద్, రాజన్న, దుబ్బయ్య, గంగన్న, తదితరులున్నారు.





# విపత్తుల్లో ప్రజల రక్షణకు సంసిద్ధం

■ ప్రకృతి విపత్తులలో ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం ■ ప్రజల సన్నద్ధతకే మాక్‌డ్రిల్
■ ప్రకృతి విపత్తుల నుంచి కాపాడడంలో ఎస్డీఆర్ఎఫ్ పాత్ర కీలకం ■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు 2 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రాంతంలో గల చెరువును డి.సి.పి. ఎ.భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు, ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్‌వేలు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితుల దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు 90 మంది సభ్యులతో 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రభుత్వ సూచన మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, జిల్లాలోని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారుల మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల రక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### అవయవదానంతో
## నలుగురి జీవితాల్లో వెలుగులు
### అవయవదానానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయుని కుటుంబం

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
జనహిత సేవాసమితి సభ్యులు, ఉపాధ్యాయులు పాతకాల కుమార్, అతని భార్య రేణుక, కుమారుడు ఆదిత్య వర్ధన్‌లు నేత్ర, అవయవదానం కోసం ముందుకు వచ్చారు. వీరికి జనహిత సేవా సమితి అధ్యక్షులు ఆడెపు సతీష్ డోనర్ కార్డ్స్‌ను అందించి ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ సహకారంతో నేత్ర, అవయవ, శరీరదానాల కోసం అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజల నుండి అంగీకార పత్రాలను తీసుకుని 5 నేత్రదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఒకరు అవయవదానం చేయడంతో నలుగురి ప్రాణాలను కాపాడవచ్చున్నారు. అవయదానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రజలు అపోహలను వీడి మరణానంతరం వృధా అయ్యే నేత్ర, అవయవాలను దానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన

**భీమిని, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
భీమిని మండలం వెంకటాపూర్ గ్రామంలో గురువారం యూరియా కోసం రైతన్నలు ఆందోళన చేపట్టారు. రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడం లేదంటూ వెంకటాపూర్ గ్రామంలోని జై భీమ్ పరస్పర సహకార మార్కెటింగ్ సంఘం ముందు గంటసేపు ఆందోళనకు దిగారు. సహకార మార్కెటింగ్ సంఘం ద్వారా 266 యూరియా బస్తాలు వస్తే కనీసం ఒక బస్తా కూడా పంపిణీ చేయలేదని రైతులు మండిపడ్డారు. సంఘం అనుబంధ శ్రీరామ్ ట్రేడర్స్ లో 160 యూరియా బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు వారు ఆరోపించారు. మిగతా 106 యూరియా బస్తాలు ఎవరికి పంపిణీ చేశారో తెల పాలంటూ సొసైటీ సభ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలర్లు బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తాలను అమ్ముకుంటున్నారని రైతులు సహకార సంఘం ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తాలను అమ్ముకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకొని రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ జరిగేలా చూడాలని రైతులు కోరారు.





### వన మహోత్సవంలో భాగంగా
### 'మామిడి మధుబన్'లో
## మొక్కలు నాటిన కలెక్టర్

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
వన మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సెకండ్ బెటాలియన్ యాపల్‌గూడలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'మామిడి మధుబన్'లో 600 మామిడి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐఏఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొనగా, సెకండ్ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్, ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, తదితర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజర్షి షా, ఇతర అధికారులు బెటాలియన్ ఆవరణలో 'మామిడి మధుబన్' పేరుతో ఏర్పాటు చేసిన విస్తృత మామిడి తోటలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమ అనంతరం, బెటాలియన్ సిబ్బందితో కలిసి అత్యవసర పరిస్థితుల్లో స్పందించగల శిక్షణ పొందిన వందమందితో ఎస్డిఆర్ఎఫ్ ఈ బృందం వరదల వంటి అత్యవసర సందర్భాల్లో ప్రజలకు సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా శిక్షణ పొందిన డెమోను తిలకించారు. అనంతరం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ తదితర అంశాలపై శిక్షణ పొందిన సిబ్బందిచే డెమో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు సిద్దంగా ఉండేందుకు 24 గంటలూ అప్రమత్తంగా ఉండే బృందాలు సిద్ధంగా ఉండాలని వర్షాలు, వరదలు, విపత్తుల సమయంలో వీరు ప్రజలకు అత్యవసర సహాయాన్ని అందించాలన్నారు.



# రెండు రోజుల పాటు భారీ వర్షాలు

### ఉమ్మడి జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో రాగల రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నేడు ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమరం భీం అసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలలో అక్కడ కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉరుములు మెరుపులు, గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు రాష్ట్రంలో పలుప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది.

### కబ్జాదారుల చెరలో
## కన్నాల ఎర్ర చెరువు

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల ఎర్ర చెరువును రియల్ ఎస్టేట్ కబ్జాదారుల నుండి కాపాడాలని సంయుక్త కిసాన్ మోర్చా, సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం వారు ఎర్ర చెరువును పరిశీలించారు. కన్నాల ఎర్ర చెరువు కింద భూములకు సాగునీరు, మత్స్యకారులకు చేపల పెంపకం, గీత కార్మికులకు ఉపాధినిచ్చే తాడి చెట్లను తొలగించారని ఆరోపించారు. కన్నాల ఎర్ర చెరువుతో పాటు స్థానికంగా ఉన్న సుబ్బారావు తోటలో మరొక చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు గండి కొట్టారని ఆరోపించారు. చెరువులను గండి కొట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కన్నాల రైతులకు జీవన ఉపాధి అయిన ఎర్ర చెరువును కుదిస్తూ కబ్జా చేశారని వారు ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువు ఎఫ్‌టీఎల్ లెవెల్‌లో ప్లాట్లను విక్రయిస్తున్నారని, ప్లాట్లు ముంపుకు గురికాకుండా ఏకంగా చెరువుకు గండి కొట్టారని ఆరోపించారు. గతంలో కన్నాల, లక్ష్మీపూర్ గ్రామాల ప్రజలతో పాటు మాజీ సర్పంచ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే ఎర్ర చెరువు ఆక్రమణపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరారు. లేనట్లయితే రైతులు, గీత కార్మికులు, మత్స్యకారుల ఆధ్వర్యంలో చేపట్టే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎండి చాంద్ పాషా, టిడిపి నాయకులు మని రామ్ సింగ్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయకులు గోగర్ల శంకర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ అంబాల మహేందర్, టిడిపి నాయకులు బొల్లు మల్లయ్య, వేల్పుల శంకర్, దాసరి కుమార్, దుగుట రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.





## వరదలతో ప్రాణ నష్టం జరగకుండా

# చర్యలు తీసుకోవాలి

- ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు
- ముంపు ప్రాంతాల్లో ప్రజలను తరలించాలి..
- ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా జాగ్రత్త పడాలి..
- విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో మంత్రి పొంగులేటి

**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)** వచ్చే 3 రోజులలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో వర్ష పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ వాతావరణ సూచన మేరకు వచ్చే 3 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమైన సమయమని, ప్రజల రక్షణ దిశగా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో ప్రజలను, వాహనదారులను అటువైపుగా వెళ్లకుండా అడ్డుకొని సిబ్బందితో పహారా ఉండాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, రహదారులు, కల్వర్టులు దెబ్బతింటే ఆ ప్రాంతంలో ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో సహాయ చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేయడం జరిగిందని, ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులలో ఉన్న అధికారులు, సిబ్బందిని సెలవులు రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, రైల్వే లైన్లు, లో లెవెల్ వంతెనలు, కాజ్ వే లు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారచి వర్షం నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లో లెవెల్ వంతెనల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారక్షణ దిశగా చర్యలు



తీసుకుంటున్నామని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లాలోని భీమిని, కన్నేపల్లి, తాండూర్, బెల్లంపల్లి మండలాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 5 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. రైల్వే అండర్ పాస్ పూర్తిగా నీళ్లతో నిండడం వల్ల భారీ గేట్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపట్టిన జరిగిందని, జన్నారం లోని నీటి కుంట గండి పడటంతో పునరుద్ధరణ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రజల ప్రాణ, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. వర్షాల కారణంగా పంట నష్టానికి నిబంధనల ప్రకారం రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో తక్షణ సహాయం కోసం సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా యంత్రాంగం రాబోవు మూడు రోజులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను

# కాపాడాలని వినతి

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)** జిల్లాలో నూతనంగా ఏర్పడిన బోరజ్ మండలంలోని గూడ, హత్తిఘట్ గ్రామ శివారులోని పలు భూముల అక్రమంగా రిజిస్ట్రేషన్‌లను అడ్డుకోవాలని మండల బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు తహసిల్దార్ రాజేశ్వరీని గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమిలపై విచారణ చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించాలన్నారు. హత్తిఘట్ శివారులోని 41,41/2 అక్రమ రిజిస్ట్రేషన్ పైన ఎంక్వైరీ చేసి అది ప్రభుత్వ భూమి లేక, ప్రైవేటు భూమిని విచారణ చేసి, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. అలాగే గౌరీ శంకర్ భూముల వివరాలు సేకరించి ప్రజలు మోసపోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఉషన్న, బట్టు సతీష్, మాజీ ఎంపీటీసీలు మహేందర్, కొల భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## 18న సర్దార్ సర్వాయి

# పాపన్న గౌడ్ జయంతి

**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గం?లకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు







## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో పొందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను ఆసుపత్రిలో అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం లో భాగంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ఆలయంలో జన్మాష్టమి వేడుకలు

**కుభీర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)** కుభీర్ మండల కేంద్రంలోని కానోబా గల్లీలో గల ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో పూజారులు అభిషేకం, పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వార్కరి సంప్రదాయ బద్ధులైన శ్రీ విట్టల్ మహారాజ్ కీర్తన, భజన కార్యక్రమాలను కొనసాగించారు. మూడు రోజుల పాటు ఘనంగా జరిగే ఈ వేడుకలకు కుభీర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ముక్కులు తీర్చుకుంటారు. అష్టమి శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, పట్టు వస్త్రాల సమర్పణ, ఊయల కార్యక్రమంతో పాటు భక్తులకు



అన్నదాన ప్రసాద వితరణ జరగనుంది. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తిప్పబోజన్న, సభ్యులు పిరాజి, భజన మండలి సభ్యులు పోశెట్టి ఏర్పాట్లను చేస్తున్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

**లక్ష్మణచందా, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)** లక్ష్మణచందా మండలం కనకాపూర్ అక్షర ప్లే స్కూల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు కృష్ణుడు గొల్లభామల వేషధారణ ధరించి నృత్యాలు చేస్తూ కోలాటం ఆడుతూ ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ నరేష్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజారెడ్డి పాల్గొన్నారు.



# వచ్చే 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి

- సహాయక చర్యల కోసం రూ.కోటి విడుదల
- ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చేపట్టాలి
- కలెక్టర్ల వీడియోకాన్ఫరెన్సులో పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం సచివాలయం నుండి నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవిలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్నారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలని భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు చేయడం జరిగిందన్నారు. సెలవుల్లో వెళ్లిన అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలని తెలిపారు. భారీ వర్షాల వల్ల సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. సీజన్‌లో వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబధిత అధికారులున్నారు.



## మహనీయుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి

**కుభీర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర భారత దేశం కోసం ఎందరో మహనీయుల త్యాగాల స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్ పిలుపునిచ్చారు. కుభీర్ మండల కేంద్రంలో గురువారం అఖండ భారత్ కార్యక్రమంలో భాగంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో అన్న బహుసాటే కూడలిలో కాషాయ జెండాను ఎగరవేసి మాట్లాడారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వతంత్ర భారతావని రూపుదిద్దుకొందని అన్నారు. మహనీయుల ను స్మరించుకొని వారి అడుగు జాడల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హిందు వాహిని మండల శాఖ అధ్యక్షుడు నాగభూషణ్, బీజేపీ మండల అధ్యక్షుడు దత్తు, దత్తాత్రి, బోయిడి అభిషేక్, హిందు వాహిని కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## కొత్త సర్వేలకు 18 నుంచి శిక్షణ తరగతులు



**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ల్యాండ్ రికార్డ్ సర్వేలో లైసెన్స్ సర్వేయర్ల ఎంపిక రెండో దశ ఈనెల 18 నుంచి చేపట్టనున్నట్టు జిల్లా అధికారి సుదర్శన్ రాథోడ్ తెలిపారు. జిల్లాలో రెండో విడత కింద 100 మందిని ఎంపిక చేయడం జరిగిందని ధ్రువ పత్రాలను ఈనెల 18న పరిశీలించి మెరిట్ ఆధారంగా లైసెన్స్ సర్వేలను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎంపికైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉదయం 10:30 కు ల్యాండ్ రికార్డ్ సర్వే కార్యాలయానికి అన్ని ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### అడిషనల్ డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్

**నార్నూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్ వైద్య సిబ్బందికి సూచించారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలిస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు అందే వైద్య తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న తరుణంలో అపరిశుభ్రత లోపించకుండా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. హైరిస్క్ గర్భిణిల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని విషయాన్ని పల్లెలలో స్థానికులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి జితేందర్ రెడ్డి, హెచ్ఈవో తులసీదాస్, వైద్య సిబ్బంది నాందేవ్, చరణ్ దాస్, సత్యావ్వ, గణేష్ కుమారి, విలాస్, కైలాస్ తదితరులున్నారు.





## రాంనగర్ ప్రాంతంలో నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తా

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ ప్రాంతంలో నూతన బ్రిడ్జి మంజూరుకు కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. గురువారం సాయంత్రం వరద నీరు చేరిన రామ్ నగర్ బ్రిడ్జి ప్రాంతాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. సంబంధిత అధికారులతో చర్చించి ఈ సెప్టెంబర్ నెలలోనే నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వర్షాలకు ప్రజలు ఎవరు బయట తిరగవద్దని సూచించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జెసిబి ఏర్పాటు చేసి రెండు రోజుల్లోగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించిన చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ చెప్పారు. రాంనగర్ ప్రాంతవాసులు మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే వినోద్ కోరారు. ఎమ్మెల్యే వెంట బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, ఏసిపి ఏ. రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్యతో పాటు పలువురు నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**తాండూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల దెబ్బతిన్న కల్వర్టులు, రోడ్లు బాగు చేయాలని బెల్లంపల్లి ఏరియా గోలేటి సింగరేణి జీఎంకు తుడుందెబ్బ నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలతో పాటు సర్సాపూర్ గ్రామంలో వర్షాలకు కల్వర్టు పైపులు కొట్టుకుపోయాయని, రోడ్లు దెబ్బతిన్నాయన్నారు.



## వ్యర్థాలు తీయక.. దుర్వాసన వీడక

- కంపుకొడుతున్న కాలనీలు.. రహదారులు
- నీరుగారుతున్న ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యం
- రహదారులను ముంచెత్తుతున్న చెత్తాచెదారం

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీగా పేరొందిన బెల్లంపల్లి బల్దియాలో చెత్త తొలగింపుపై అంతులేని నిర్లక్ష్యం కనిపిస్తోంది. బల్దియాలో 34 వార్డులుండగా కొన్ని వార్డుల్లో మాత్రమే పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగిస్తున్నారనే అపవాదును మూటగట్టుకుంటోంది. కొన్ని మున్సిపల్ వార్డులలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా మారినప్పటికీ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఇక కార్మిక వాడలలో అస్సలు పట్టించుకోకపోతుండడంతో ఇళ్ల మధ్యనే చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని రామా టాకీస్ ప్రాంతంలో చెత్త పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వ్యాప్తి చెందుతుండడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కిరాణం వ్యాపారాలు కొనసాగుతుండడంతో నిత్యం చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయని, మునిసిపల్ సిబ్బంది రోజుల తరబడి తొలగించకుండా నిర్లక్ష్యం వహిస్తుండడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ క్వార్టర్ల మధ్య చెత్తాచెదారం పేరుకుపోయి పందులు స్వైర విహారం చేస్తున్నప్పటికీ పట్టించుకునే వారే లేకుండా పోతున్నారు. ప్రతి వార్డుకు చెత్తను తొలగించేందుకు వాహనంతో పాటు సిబ్బందిని కేటాయిస్తున్నా పరిస్థితిలో మాత్రం ఎటువంటి మార్పు రావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్లంపల్లి బల్దియాలో పలు వార్డుల్లో చెత్త తొలగింపు పై అధికారులు నిర్లక్ష్యం వీడాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తుంది.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**ఆసిఫాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

కుమరం భీం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ముస్తాబైంది. వేడుకలను నిర్వహించేందుకు అదికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ హాజరు కానున్నారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథి బండ ప్రకాష్ గౌరవ వందనం స్వీకరించనుండడంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఏర్పాటు పనులను గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌లు పరిశీలించారు. అలాగే వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులకు వేడుకల సందర్భంగా అవార్డులు



ప్రదానం చేయనుండడంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లను సైతం పూర్తి చేశారు. తెలంగాణ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌కు చేరుకుని త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేస్తారు. 9:40 గంటలకు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ప్రసంగిస్తారు. అనంతరం అత్యుత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలను అందజేసి విద్యార్థులచే నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించనున్నారు.



## 'స్థానిక' ఎన్నికల్లో సత్తా చాటాలి

**ఖానాపూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ జాన్సన్ నాయక్, యువజన నాయకులు పొన్నం సాయికుమార్ పటేల్‌కు సూచించారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ నాయకులకు సూచించారు.

## విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ




**ముథోల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలో రిటైర్డ్ టీచర్ పట్టేపూర్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వారి కుమారుడు సతీష్ రెడ్డి విద్యార్థులకు టై , బెల్టుల ను గురువారం పంపిణీ చేశారు. 250 మంది విద్యార్థిని విద్యార్థులకు 25వేల రూపాయల విలువచేసే ఐడి కార్డ్స్, టై ,బెల్టు పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు గోపిడి రమణారెడ్డి, రామ్మోహన్, విశ్రాంత ఉపాధ్యాయులు రామచందర్, కండెల భరత్ కుమార్, శ్రావణ్ రెడ్డి నవీన్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత దూషణలు తగవు



**జన్నారం, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

బీజేపీ ప్రముఖ నాయకులపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని బీజేపీ జన్నారం మండల అధ్యక్షులు మధుసూదన్ రావు అన్నారు. గురువారం జన్నారంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీజేపీ నాయకులపై ఎమ్మెల్యే వ్యక్తిగత దూషణలకు దిగడం శోచనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన బీజేపీ నాయకులలాగే ప్రస్తుత ఎమ్మెల్యే కూడా పని చేయాలన్నారు.

## నేడు మాంసం విక్రయాలు జరపొద్దు

**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలో మాంసం విక్రయాలపై మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ గురువారం నిషేధం విధించారు. దుకాణదారులు చేపలు, చికెన్, మటన్ వంటి మాంసాహార పదార్థాలన విక్రయించరాదని సూచించారు. నిబంధన లు అతిక్రమించిన వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## సమస్యలు పరిష్కరించాలని
# అధికారులకు వినతి



**తాండూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

వర్షం వస్తే జలమయం అవుతున్న బోయపల్లి ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు తహసీల్దార్ జ్యోత్స్న, ఎంపీడీవో శ్రీనివాస్‌కు గురువారం వేరువేరుగా స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వర్షాలు కురిసినప్పుడు వరద నీరు ఇండ్లలోకి చేరి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న ఒర్రెను భూమి యజమానులు పూడ్చేశారని అన్నారు. పచ్చిమం వైపున్న కాలువ తిరిగి నిర్మించాలని కోరారు. వర్షపు నీరు, వరద నీరు, మురుగు కాలువల నీరు జాతీయ రహదారి అధికారుల తప్పిదం వల్ల ఎస్సీ కాలనీ జలమయం అవుతున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ జలమయం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా
# కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం చేసిన ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వా తీరును ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో గురువారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఓటు చోరీ చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దదించేలా రాహుల్ గాంధీ చేస్తున్నటు వంటి పోరాటాన్ని సంఘీభావం పలకాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపుని చ్చారు. రాహుల్ గాంధీకి మద్దత్తుగా అదిలాబాద్ కాంగ్రెస్ కమిటీ నిరసన చేపట్టాడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధర్మపురి చంద్రశేఖర్, సురేష్, రహీం ఖాన్, గౌతమ్, నవీన్ రెడ్డి, చారి, రాజన్న, అప్సర్ ఖాన్, గంగన్న, అలీమ్ ఖాన్, మహేందర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.





## పేదలకు ఆర్థిక సాయం
# అందజేసిన ఎమ్మెల్యే

**ఉట్నూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

వివిధ సమస్యలతో బాధపడుతు తమ గోడును చెప్పుకొన్న బాధితులకు గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న చాందూరి గ్రామానికి చెందిన దుర్వ మాధవ్‌కు రూ. 5000,కడెం మండలం పాండవాపూర్ గ్రామానికి చెందిన మల్లేపల్లి భూమన్న ఇటీవల రోడ్డు ప్రమాదం చనిపోయారు. శారదకు రూ.5000 సాయం అందించి ఎమ్మెల్యే ఉదారతను చాటుకొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# కొవ్వొత్తుల ర్యాలీ

**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దేశంలో అధికారులు ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో ఓటర్లను తొలగించడం నివసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కనువిప్పు చేసేందుకు ఈ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించినట్టు కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ ట్యాంక్బండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమిరెడ్డి నాయకులు పొట్టి శేకర్ నాందేడ్ చిన్ను గాజుల రవికుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.



# 'సూపర్ లగ్జరీ' రద్దుతో తప్పని ఇబ్బందులు

### 3 మస్టర్ల సాకుతో అధికారుల నిర్ణయం - ఆర్టీసీ సంస్థకు రోజు రూ.50వేల నష్టం



**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల నుండి రాత్రి 10 గంటలకు బెల్లంపల్లికి నడిచే ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులు అధికారులు రద్దు చేయడం వల్ల మంచిర్యాల నుండి బెల్లంపల్లికి రాత్రి సమయంలో వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచిర్యాల డిపో నుండి రాత్రి 10 గంటలకు బయలుదేరి 10.40 గంటలకు ఈ బస్సు బెల్లంపల్లికి చేరుకునేదని, సరిగ్గా రాత్రి 11 గంటలకు బెల్లంపల్లి బస్టాండ్ నుండి హైదరాబాద్‌కు వెళ్లేదని ప్రయాణికులు చెబుతున్నారు. రాత్రి 10 దాటితే మంచిర్యాల నుండి బెల్లంపల్లి రూట్ లో నడిచే బస్సులు లేకుండా పోవడంతో నిత్యం ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రయాణికులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ రూట్లో నడిచే సూపర్ లగ్జరీ బస్సు ఎంతో అనుకూలంగా ఉండేదంటున్నారు. బెల్లంపల్లి నుండి రాత్రి 11 గంటలకు హైదరాబాద్ ట్రిప్పులో ఒక్క బెల్లంపల్లి నుండే రూ 25 వేలకు పైగా కలెక్షన్ తెచ్చేదని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. మొత్తంగా రూ 50 వేల వరకు ఈ బస్సు ద్వారా సంస్థకు కలెక్షన్ వచ్చేదని చెబుతున్నారు. అయితే ఈ ట్రిప్పులో డ్యూటీ డ్రైవర్, కండక్టర్ కు సంస్థ నుండి 3 మాస్టర్లు చెల్లించాల్సి రావడంతో అధికారులు ఈ బస్సును అనాలోచితంగా రద్దు చేసినట్లు తెలిసింది. ఆర్టీసీ సంస్థకు నిత్యం లాభాలు తెచ్చిపెట్టే సూపర్ లగ్జరీ సర్వీసులు రద్దు చేయడం వల్ల సంస్థ కు నష్టం చేకూరుతుండగా ప్రయాణికులకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. సూపర్ లగ్జరీ బస్సును నడిపించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు సైతం మొరపెట్టుకున్నామని ప్రయాణికులు చెబుతున్నారు.సిబ్బందికి 3 మస్టర్లు వేసే సాకుతో రద్దు చేసిన ఈ సర్వీసును మళ్లీ తిరిగి పునరుద్ధరించాలని ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది కోరుతున్నారు.

# ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల అత్యవసర రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్, ధోత్రే అన్నారు. గురువారం ఆసిఫాబాద్ మండలం మాలన్ గొంది గ్రామానికి వెళ్లే రహదారి వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు కొంతమేర తెగిపోవడంతో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ దెబ్బతిన్న రహదారికి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసు కోవాలని తెలిపారు.రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని తెలిపారు. వ్యవసాయదారులు, కూలీలు, పశువుల కాపరులు భారీ వర్షాలు కురిసినప్పుడు చేను పనులకు, పశువులను మేపేందుకు వెళ్లకూడదని తెలిపారు. వంతెనలు, వాగులు, కాజ్ వేల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరద ప్రభావిత, లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కొరకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచా యతీరాజ్ ఈఈ అజ్మీర కృష్ణ, తహసిల్దార్ రియాజ్ అలీ, అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**బోథ్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
బోథ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆడె గజేందర్, బీఆ ర్ఎస్, బీజేపీ ఒక్కటేనని, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వ ర్గాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, పలువురు నేతలు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఆయన, సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాల నలోఅన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్తున్నారన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తు రోడ్డుపై వ్యాపారాలు చేస్తే చర్యలు

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో రోడ్డుపై వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బైరి శంకర్ హెచ్చరించారు. గురువారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో, రిమ్స్ వద్ద వాహనాలపై వ్యాపారం చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన ముగ్గురికి రూ. 1,300 జరిమానా విధించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ రవి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



# పంటలను పరిశీలించిన సబ్ కలెక్టర్



**భీమిని, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాలతో చెరువుల్లా మారిన భూములను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ గురువారం సందర్శించారు. నీట మునిగిన వరి చేలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పంట పొలాల్లో చేరిన వర్షపు నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపుకునేలా చూడాలని రైతులకు సూచించారు. రాబోయే రెండు రోజుల్లోను వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. రైతులు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. భారీ వర్షాల కార ణంగా దెబ్బతిన్న పంట పొలాలను, ఇళ్లను అంచనా వేసి నివేదికను స మర్పించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే దెబ్బతి న్న పొలాలు, ఇళ్లను పరిశీలించారు. కొంత మంది గ్రామస్తులు వాగుపై వంతెన వేసేందుకు చర్యలు తీసుకునేందుకు వారు ఆయనను కోరారు. వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ ఈ విషయంపై తగు చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పథకాల వివరా లు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బికర్ణ దాస్, ఏఈవో జంబుల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టించుకోరు... పరిష్కరించరు..!



**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలో ప్రధాన రోడ్లు అధ్వాన్నంగా మారాయి. నిత్యం జల సంబంధంగా ఉండే రోడ్లే అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు ఈ రోడ్లపై రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బెల్లంపల్లి పాత మున్సిపల్ కార్యాలయం నుండి కన్నాల బస్తీ ఫ్లైఓవర్ వరకు గల ప్రధాన రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు గుంతలు నీటితోనుండి ప్రమాదకరంగా తయారయ్యాయి. పాత జిఎం కార్యాలయం ఎదుట గల గాంధీ విగ్రహం వద్ద రోడ్డు మృత్యకుహరంగా మారింది. కాంటా చౌరస్తా, టేకుల బస్తీ, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో గల ప్రధాన రహదారి పై భారీ గుంతలు ఏర్పడ్డాయి. గత కొన్నేళ్లుగా ఈ ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి అధ్వానంగా తయారైన ప్రధాన రహదారికి మరమ్మత్తులు జరిపించి ప్రజలను ప్రమాదాల బారి నుండి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కాగజ్‌నగర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాగజ్ నగర్ పట్టణంలో తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, మండలం అధ్యక్షులు పుల్ల అశోక్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, భాజపా పట్టణ అధ్యక్షుడు శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు వేదికకు దారేది?



**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ కార్యాలయాలు బురద కూపాలుగా మారిపోయాయి. ఏకధాటిగా కురిసిన వర్షం నీరు చేరి బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదిక భవనం చిత్తడిగా మారింది. వర్షాకాలం కావడంతో పంటలకు సంబంధించిన సలహాలు తెలుసుకునేందుకు రైతులు రైతు వేదికలలో అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది. వర్షాల దాటికి రైతు వేదిక భవనం ఎదుట పూర్తిగా వరద నీరు చేరి చెరువును తలపించడంతో రైతులు సలహాల కోసం రైతు వేదిక వద్దకు వచ్చేందుకు పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. విధుల నిర్వహణలో వ్యవసాయ అధికారులకు సైతం తిప్పలు తప్పని పరిస్థితి తలెత్తింది.

## దండా గ్రామస్థుల అడ్డగింత

**చింతలమానేపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దిండా గ్రామస్థులను పోలీసులు గురువారం అడ్డుకున్నారు. గ్రామ పోడు రైతుల పాదయాత్రలో భాగంగా హైదరాబాద్ సమీపంలో గురువారం అరెస్టు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోడు రైతులను గ్రామానికి పోలీసులు తీసుకొస్తున్నారన్న సమాచారం మేరకు స్థానికులు వారికి మద్దతు ఇవ్వడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో బయటకు వెళ్లకుండా అడ్డుకున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

# దయనీయ స్థితిలో.. ఆపన్న హస్తం కోసం ఎదురు చూపులు

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
తన భర్త సంగం శ్రీనివాస్ రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయని, డయాలసిస్ చేస్తే పచ్చులు అయి మంచిర్యాలలోని హెల్త్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడని మనసున్న దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తన భర్త ప్రాణాలను కాపాడేందుకు ఆర్థిక సహాయం చేయాలని బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామానికి చెందిన సంగం సత్యవతి వేడుకుంటుంది. ఇప్పటికే రూ లక్ష వరకు వైద్యం కోసం ఖర్చు పెట్టామని, మరో రెండు లక్షలు వైద్యానికి అవసరం ఉందని వేడుకుంటుంది. అప్పుచేసి ఆసుపత్రిలో చేర్పించామని,తమ కుటుంబానికి వైద్యం అందించే స్తోమత లేదని కన్నీటి పర్యంతమవుతుంది. మనసున్న దాతలు తమ పరిస్థితిని గుర్తించి తన భర్త వైద్యానికి 9391536937 నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వేడుకుంటుంది.



# జెండా ఊంచా రహే హమారా



## జాతీయ పతాకం..

త్రివర్ణ పాతకంలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు మూడు సమాంతర అడ్డపట్టీలుగాఉంటాయి.. కాషాయము త్యాగనిరతికి, తెలుపు శాంతితత్వానికి, ఆకుపచ్చ సస్యశ్యామలానికి చిహ్నాలు. పతాకం పొడవు, వెడల్పులు 3:2 నిష్పత్తుల్లో ఉండాలి. మధ్య నున్న తెల్లరంగు పట్టీలో ముదురు నీలిరంగులో 24 ఆకులు (గీతలు ) కలిగిన అశోకచక్రం ఉంటుంది.

జాతీయ జెండా..
జాతిగౌరవానికి ప్రతీక, దీని గురించి ప్రతి భారతీయుడికి తెలిసి ఉండాలి. జాతి గౌరవానిన నిలబెట్టటుం ప్రతి ఒక్క రి విధి. జాతీయ ముద మూడు సింమాలు, జాతీ పతాకం త్రివర్ణ పతాకం. ప్రతి భారతీయుడు తమ వ్యక్తి గత అభిప్రాయాలకు అతీతంగా పతాకాన్ని గౌరవించాల్సిందే.మన జాతి గౌరవాన్ని నిలబెట్టేది.. ఇనుమడింప చేసేది జాతీయ జెండా.



కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో హనుమంత రాయుడు, వెంకటరత్నమ్మ దంపతులకు 2 ఆగస్టు 1878లో జన్మించారు. చిన్ననాటి నుంచేచురుకైన విద్యార్థిగా ఉండేవారు. ప్రాథమిక విద్యను చల్లపల్లిలోనూ, పాఠశాల విద్యను మచిలీపట్నంలోనూ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం కొలంబో వెళ్లారు. విద్యార్థి దశలోనే దేశభక్తిని పెంపొందించుకున్నారు. తన 19ఏళ్ల వయస్సులోనే దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బోయర్ యుద్ధంలో పాల్గొన్నారు. అక్కడే గాంధీని కలిశారు. అలా ఏర్పడిన వారి పరిచయం దాదాపు 50 సంవత్సరాలకుపైబడి కొనసాగింది. 20 ఏళ్ల వయస్సులోనే దేశానికి స్వాతంత్ర్యం... జాతీయజెండా గురించి ఆలోచించడం ప్రారంభించారు. జాతీయ జెండా ఎలా ఉండాలనే అంశానే తన ప్రధాన విషయంగా ఉంచుకుని ఆలోచించేవారు. దాని గురించి దేశవ్యాప్తంగా ప్రచారం ప్రారంభించారు. 1913 నుంచి ప్రతి కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యేవారు. ఆ సమావేశాల్లో జాతీయజెండాపై చర్చలు సాగేవి. 1916 భారతదేశానికి ఒక జాతీయ జెండా అనే పుస్తకాన్ని ఇంగ్లీషులో రాసి ప్రచురించారు. ఈ గ్రంథానికి అప్పటి వైస్రాయ్, కేంద్రమంత్రి సర్, బీఎన్,శర్మ ఉత్తేజకరమైన పీఠికను అందించారు.

1906 నుంచి 1922 వరకు భారతజాతీయోద్యమంలో వివిధ ఘట్టాలలో పాల్గొన్నారు. వందేమాతరం, హోం రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం లాంటి ప్రసిద్ధ ఉద్యమాలలో ప్రధాన పాత్రధారిగా వ్యవహరించారు. దక్షిణాఫ్రికా నుండి దేశానికి తిరిగి వచ్చిన తరువాత బెంగళూరు, మద్రాసుల్లో రైల్వే గార్డుగా పనిచేశారు. కొంతకాలం బళ్లారిలో ప్లేగు అధికారిగా ప్రభుత్వోగం చేశారు. దేశభక్తి కారణంగా ఎంతో కాలం ఉద్యోగం చేయలేక పోయారు మరిన్ని చదువుల కోసం లాహోరులోని ఆంగ్లో -వేదిక్ కళాశాలలో చేరి ఉర్దూ , జపనీస్ భాషలను నేర్చుకున్నారు. జాతీయోద్యమాలతో పాటు మునగాల పరగణా నడిగూడెంలో జమీందారు రాజా బహదూర్ నాయని రంగారావు కోరిక మేరకు నడిగూడెంలో నివసముంటూ పత్తి మొక్కలపై పరిశోధనలు చేశారు. నడిగూడెంలో వ్యవసాయ క్షేత్రాన్ని నిర్మించారు. అందుకే ఆయనను పత్తి వెంకయ్య అనికూడా అంటారు. నడిగూడెంలోనే నేటి ఈ త్రివర్ణ పతాకానిన రూపొందించారు. స్థానికి రామాలయంలో పూజలు నిర్వహించి... అక్కడి నుండే 1921 మార్చి 31న విజయవాడలోని కాంగ్రెస్ మహాసభలకు బయలుదేరారు. క్రమేపీ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తరువాత మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో పరిశోధనలు చేశారు. అంతకు ముందే వెంకయ్యను ఖని పరిశోధక శాఖ సలహాదారుగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆ పదవిలో ఆయన 1960 వరకు కొనసాగారు. 1964 జూలై 4న పరమపదించారు. జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య, నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మహామనిషి ఆయన. పింగళి వెంకయ్య జ్ఞాపకార్థం 2009లో కేంద్ర ప్రభుత్వం తపాలాబిళ్లను విడుదల చేసింది.

**ఆదిలాబద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

జాతీయ జెండాను ఆంధ్రప్రదేశ్(కృష్ణాజిల్లా, మచిలీపట్నం)కు చెందిన పింగళి వెంకయ్య రూపొందించారు. పలు నేషనల్ కాంగ్రెస్ సమావేశాల్లో పాల్గొన్న పింగళి వెంకయ్య దాదాపు అన్ని సమావేశాల్లోనూ జాతీయ జెండాను ప్రస్తావించారు. అదీ స్వయంగా గాంధీజి వద్ద అనేక సార్లు ప్రస్తావించిన సందర్భాలున్నాయి. ఆ జెండాలో మొదట ఎరుపు, ఆకుపచ్చ రంగులు, మధ్యలో చరఖా బొమ్మ ఉండేది. 1916లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారిగా తను తయారు చేసిన జాతీయజెండాను ఎగురవేశారు. 1919లో జెండాపై రాట్నముంటే బావుంటు ందని జలందర్ వాస్తవ్యుడు లాలాహన్స్‌రాజ్ గాంధీకి సూచించడంతో ఆయన అంగీకరించారు. చివరకు 1921లో విజయవాడలో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో పింగళి వెంకయ్య తాను తయారుచేసిన జెండాను గాంధీజీకి చూపించారు.ఆ జాతీయ జెండాలో మార్పులను సూచిస్తూ పింగళికి పురమాయించారు. మహాత్ముడి ఆలోచనలకు అనుగుణంగా ... సత్యం, అహింసలకు చిహ్నమైన తెలుపురంగును కూడా జోడించి పింగళి వెంకయ్య జెండాను రూపొందించారు. కాషాయరంగు హిందువులకు చిహ్నమని, ఆకుపచ్చ ముస్లింలకని పేర్కొనడంతో, ఇతర మతాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే అభిప్రాయం వెలువడడంతో గాంధీజీ సూచనపై ఆకుపచ్చ, కాషాయ రంగులుతో పాటు తెలుపు కూడా చేర్చి త్రివర్ణ పతాకానిన పింగళి రూపొందించారు. మధ్యనున్న రాట్నం గ్రామ జీవనాన్ని, రైతు కార్మికతత్వాన్ని స్ఫురింపచేస్తుందని అన్నారు. పలు రకాలుగా పరిశీలించి, అనేక దఫాలుగా చర్చలు జరిపి దాదాపు పదేళ్ల తరువాత ...అంటే 1931లో ప్రస్తుతం మనం వాడుతున్న జెండాను జాతీయ పతాకగా ప్రకటించారు. 1947 జూలై 22న భారత రాజ్యాంగసభలో నెహ్రూ జాతీయ జెండా గురించి ఒక తీర్మనం చేస్తూ మునుపటి త్రివర్ణ జెండాలోని రాట్నాన్ని తీసేసి, దాని స్థానంలో అశోకుని ధర్మచక్రాన్ని చిహ్నంగా ఇమిడ్చారు. ఆ ఒక్క చిహ్నం మార్పు మినహా.. మిగతా అంతే పింగళి సృష్టే... 1947 ఆగస్టు 22న దీనిని స్వాతంత్ర్య భారతావనికి జాతీయ పతాకంగా ఆమోదించారు.








### జాతీయజెండా ఇలా..

ఈ కొలతలు కలిగిన జెండాలను మాత్రమే ఉపయోగించాలి. ఇది భారత రాజ్యాంగంలో పొందపరచబడింది.

**సైజులు (మిల్లీమిటర్లలో)**

6300-4200
3600-2400
2700-1800
1800-1200
1350-900
450-300
225-150
150-100

**మన పతాకానికి , జాతీయ గీతానికి కొంతమంది తెలిసీ,తెలియక తగిన గౌరవం ఇవ్వడం లేదు. ఇటువంటి వ్యక్తులను, సంస్థలనుదృష్టిలో ఉంచుకుని జాతీయచిహ్నాలను తప్పుగా ఎవరు పడితే వారు వాడకుండా చూసేందుకు 1950లో ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఆ తరువాత ప్రవెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్ టు నేషనల్ హానర్ చట్టం 1971లో జాతీయ పతాకం కోసమే ఈ చట్టం చేశారు.**

- ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా సెక్షన్ ఐదు ప్రకారం రిపబ్లిక్‌డే, ఇండిపెండెంట్స్ డే లలో జెండాలో పూలు పెట్టి ఎగురవేయవచ్చు.
- జెండాను కొందరు ప్రత్యేక వ్యక్తులు మాత్రమే ఎగురవేయాలి.
- విధాన నిర్ణాయక సంస్థలు, బాధ్యులు ... ప్రధాని, ముఖ్యమంత్రి, జడ్పీ ,చైర్మన్, గ్రామ సర్పంచు,
- కార్యనిర్వాహక సంస్థలు... రాష్ట్ర పతి, కలెక్టర్, గవర్నర్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈవో, ప్రిన్సిపాల్, హెడ్‌మాస్టర్, .. అనేవి రెండు రకాలు..
- ఉపాధ్యాయులు కార్యనిర్వాహక సంస్థల కిందకు వస్తారు

**సాధారణ నియమాలు**

- జాతీయ జెండా చేతనేత ఖాదీ, కాటన్ గుడ్డతో తయారైనదిగా ఉండాలి.
- జెండా పొడవు, వెడల్పులు 3: 2 నిష్పత్తిలో ఉండాలి. (6300 ఇంటూ 4200, మిల్లీ మీటర్ల నుండి 150 ఇంటూ 100మి.మీ వరకు మొత్తం తొమ్మిది కొలతలను పేర్కొన్నారు. ఆయా సైజుల్లోనే వాడాలి.
- ప్లాస్టిక్ జెండాలు అసలు వాడకూడదు.
- పై నుండికిందకు మూడు రంగులు సమానంగా ఉండాలి
- జెండాపై ఎలాంటి రాతలు... సంతకాలు, ప్రింటింగులు ఉండ కూడదు.
- జెండా ఎప్పుడూ నిటారుగా ఉండాలి. కిందకు వంచకూడదు.
- జెండాను ఎగురవేయడం, దించడం సూర్యోదయం నుండి సూర్యాస్తమయంలోపు చేయాలి
- జెండా పాతబడితే.. తుడుపుగుడ్డగా మాత్రం ఉపయోగించకూడదు. అది నేరం. ఎక్కడంటే..అక్కడ పడవేయకూడదు.చించడం,నలపడం చేయకూడదు.. దించిన తరువాత జాగ్రత్తగా మడత పెట్టుకోవాలి.
- ఒకవేళ వివిధ రకాల జెండాల పక్కన ఎగురవేయాల్సి వస్తే... మిగతా వాటి కంటే జాతీయజెండా ఎత్తుగా ఉండాలి. కుడివైపున ఉండాలి.
- జెండా ఎగురవేసే సమయంలో జాతీయ నాయకుల ఫోటోలు విధిగా ఉండాలి
- జెండాను ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలి. .ఎక్కించడం...దించడం వంటివి చేయకూడదు.
- జెండా పోల్ నిటారుగా ఉండాలి. వంకర ఉండకూడదు.
- విద్యార్థులు జేబులకు ఉంచే చిన్ని జెండాలు ఎక్కడంటే...అక్కడ పడేయకూడదు. వాటిని తొక్కకూడదు.
- వీలైనంత వరకు పురికొసలకు కట్టే పరారకు త్రివర్ణ పతాకాలను(చిన్నవి) అతికించకూడదు. రంగు,రంగుల కాగితాలు మాత్రమే అతికించాలి.
- ఎవరు పడితే వారు జాతీయజెండాను ఇళ్లపైనా,వాహనాలపైనా ఎగురవేయకూడదు.
- కొందరు దేశాధినేతలకు, ప్రభుత్వ అధినేతలకు మాత్రమే ఆ అధికారం ఉంది. ఆయా పదవుల హోదాను బట్టి వారి వాహ నంపై ఎంత సైజు జెండాను ఎగురవేయాలనేది చట్టంలో ఉంది.
- ఊరేగింపుల సమయంలో జెండా ముందుగా కుడివైపున ఉండాలి.

**స్థిరమైన జాతీయజెండా (త్రివర్ణ పతాకం) ఖరారు కావడానికి ముందు.. అనేక నమూనాలు ప్రదర్శితమయ్యాయి. జాతీయజెండా రూపాంతరాలు ఇలా...**





# ఇటు ముంపు అటు ముప్పు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ తెగిన చెరువులు.. ప్రమాదకరంగా మరికొన్ని ■ వట్టివాగు ప్రాజెక్టు కుడి కాలువకు గండి ■ చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు ■ ఇళ్లలోకి ప్రవేశించిన వరదనీరు ■ ఉప్పొంగిన వాగులు, వంకలు ■ వర్షం మిగిల్చిన నష్టం ■ వందలాది ఎకరాల్లో నీటమునిగిన పంటలు ■ చేలలో ఇసుక మేటలు ■ జిల్లాలో మూడు వేల ఎకరాల్లో పంట నీళ్లపాలు ■ నాట్ల దశలో వరి, పెరుగుదల దశలో పత్తికి తీవ్ర నష్టం

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో రెండు రోజులుగా కుండపోత వర్షం కురిసింది. నిర్మల్ జిల్లాలో నామమాత్రంగా వర్షం కురియగా ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 93.2 మిల్లీమీటర్ల సగటు వర్ష పాతం నమోదైంది. భీమిని, కన్నెపల్లి, తాండూర్, బెల్లంపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల్లో రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలు నేలకూలడంతో పలు ప్రాంతాల్లో నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రహదారుల మధ్యలో ఉన్న కల్వర్టులపై నుంచి వరద నీరు ప్రవహించింది. కన్నెపల్లి మండలం పీపీ రావు ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో సాలిగాం గ్రామంలోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో వేల ఎకరాల్లో పత్తి, వరి పంటలు నీట మునిగాయి. చేన్లు కోతకు గురి కాగా, పత్తి మొక్కలపై ఇసుక మేటలు వేయడంతో రైతులు నష్టపోయారు.**

జిల్లాలో బుధవారం కురిసిన భారీ వర్షాలు రైతులకు తీరని నష్టం మిగిల్చాయి. అల్పపీడన ప్రభావం, నైరుతి రుతు పవనాల కారణంగా గత రెండు రోజులుగా వర్షాలు కురు స్తున్న విషయం తెలిసిందే. భారీ వర్షాల కారణంగా పె ద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లింది. వర్షాల కా రణంగా నాట్ల దశలో ఉన్న వరి వరదల్లో కొట్టుకు పో గా, ఏపుగా పెరుగుతున్న పత్తిపంట పూర్తిగా నీట ము నిగింది. ఈ సంవత్సరం వర్షాకాలం సీజన్ ప్రారంభ మైన నాటి నుంచి



మూడు దఫాలుగా వర్షాల కారణం గా పంటలు నీట మునగగా, రైతులకు అపార నష్టం వాటిల్లింది. ఈ నెల 12న కురిసిన భారీ వర్షం కారణంగా జిల్లా లో 2138 మంది రైతులకు చెందిన 3436 ఎకరాల్లో పం టలు నీటిపాలయ్యాయి. వరి పంటకు సంబంధించి జి ల్లాలోని కన్నెపల్లి, భీమిని, నెన్నెల, వేమనపల్లి, తాం దూరు మండలాల్లో 917 మంది రైతులకు చెందిన 1434 ఎకరాలు నీట మునగగా, ఆవే మండలాల్లో 1221 మంది రైతులకు చెందిన 2002 ఎకరాల పత్తి చేలలో నీరు నిలిచింది. ఈ కారణంగా నాట్ల దశలోనే వరి పం టకు తీరని నష్టం వాటిల్లగా, పత్తి చెట్లు నీటిలో ము నగడం వల్ల ఎండిపోయే అవకాశాలు ఉన్నాయి. వర్షాల కారణంగా వరికి ఎకరాకు రూ. 10వేల చొప్పున రూ. కోటి 50 లక్షల మేర నష్టం వాటిల్లగా, పత్తి పంటకు ఎకరాకు రూ. 15వేల చొప్పున మొత్తం మూడు కోట్ల రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ యేడు మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా వివిధ రకాల చేతికి వచ్చిన పంటలు నీటి పాలయ్యాయి. మూడు నెలల్లో ఏకంగా 2310 మందికి చెదిన 3505 ఎకరాల పంట నీట మునిగింది. మార్చి 21న కురిసిన వర్షం కారణంగా 162 మందికి చెందిన 120.17 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లగా, ఏప్రిల్ 13,14 తేదీల్లో భారీ వర్షాలకు 250 మంది రైతులకు చెందిన 199.23 ఎకరాలు, అలాగే ఏప్రిల్ 31 నుంచి మే 6వ తేదీ వరకు కురిసిన అకాల వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లింది. ఆ వ ర్షాలకు జిల్లా వ్యాప్తంగా 1898 మంది రైతులకు చెందిన 3186.13 ఎకరాల పంట పూర్తిగా తుడిచి పెట్టుకు పోయింది. వరి పంటకు సంబంధించి నెన్నెల, భీమారం మండలాల్లో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఆయా మండలాల్లో 490 రైతులకు సంబంధించిన 862 ఎ కరాల్లో పంట పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. మొ త్తంగా 2 లక్షల పై చిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం నీటిపాలైనట్లు అంచనా. అలాగే మామిడి



పంటకు సంబంధించి నెన్నెల, జైపూర్, భీమారం, బెల్లంపల్లి, తాండూరు, మందమర్రి మండలాల్లో రైతులకు తీరని నష్టం వాటిల్లింది. ఆయా మండలాల్లోని 1814 మంది రైతులకు సంబంధించిన 3713 ఎకరాల్లో మామిడి పంట నేలరాలింది. 12న కురిసిన భారీ వ ర్షాలకు సైతం పెద్ద మొత్తంలో రైతులకు పంట నష్టం వాటిల్లింది.

### సొసైటీ పాలకవర్గాల

## గడువు పొడిగింపు

### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పీఏసీఎస్)ల పాలకవర్గాల గడువును రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. గురువారంతో వీటి కాల పరిమితి ముగియగా మరో ఆరు నెలల పాటు సొసైటీ, డీసీసీబీ చైర్మన్ల పదవీకాలం పొడిగిస్తూ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల ప్రభుత్వ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై సొసైటీ చైర్మన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ అడ్డి భోజారెడ్డి గురువారం సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాలయంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించికృతజ్ఞతలు తెలిపారు.



### అత్యాచారానికి గురైన వృద్ధురాలు

## చికిత్స పొందుతూ మృతి

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని శివాజీ కూడలిలో ఈ నెల 7న అర్ధరాత్రి అత్యాచారానికి గురైన వృద్ధురాలు చికిత్స పొందుతూ రిమ్స్‌లో మృతి చెందింది. వృద్ధురాలిపై కామాంధుడు మృగంలా అఘాయిత్యానికి పాల్పడిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న బీసీ, గాండ్ల సంఘం సభ్యులు మార్చురీలో మృతదేహాన్ని గురువారం పరిశీలించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



## 100 డయల్ దుర్వినియోగం చేసిన వ్యక్తి అరెస్ట్




**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

అత్యవసర సేవల కోసం వినియోగిస్తున్న 100 డయల్‌ను దుర్వినియోగం చేసిన నిందితుడిని గురువారం అరెస్ట్ చేసినట్టు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని మహాలక్ష్మివాడకు చెందిన రాజేందర్ వందకు ఫోన్ చేసి పోలీసులను తప్పుదారి పట్టించాలని పేర్కొన్నారు. నిందితుని గుర్తించి దుర్వినియోగం చేసిన అతడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పోలీసులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**గుడిహత్నూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రం లోని ఉట్నూర్ వెళ్లే రహదారిపై గురువారం తెల్ల వారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందినట్లు సీఐ బండారి రాజు, ఏఎస్సై రంగారావు తెలిపారు. జగిత్యాల జిల్లా మేడిపల్లికి చెందిన ఇంగ్వే శ్రీధర్ (24) ఓ ప్రముఖ దినపత్రిక ప్రతులను కరీంనగర్ నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి తరలించడా నికి వ్యానులో బయలు దేరాడు. మండల కేంద్రానికి సమీపంలోకి రాగానే ఓ చెట్టును ఢీ కొట్టడంతో తీవ్రగాయాలై వాహనంలోనే మృతి చెందాడు. వ్యానులో అతనితో పాటు ఉన్న మరో యువకుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.






## అప్పుడే పైరసీ ఏంట్రా..
# 'కూలీ' HD ప్రింట్ లీక్!

ఈ మధ్య సినీ ఇండస్ట్రీలో పైరసీ బెడద ఎక్కువైంది. సినిమా విడుదలై 24 గంటలు కూడా గడవకముందే..hd ప్రింట్ ఆన్ లైన్లో లీకవుతోంది. స్టార్ హీరోల సినిమాలు సైతం పైరసీ దెబ్బకు బలవుతున్నాయి. ఇప్పుడు రజనీకాంత్ 'కూలీ' కూడా పైరసీకి గురైంది. ఫుల్ సినిమాకు సంబంధించిన hd ప్రింట్ లింకులు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. దీంతో తలైవా ఫ్యాన్స్, నిర్మాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శిల్పా శెట్టి దంపతులపై చీటింగ్ కేసు!



బాలీవుడ్ నటి శిల్పా శెట్టి మరోసారి వార్తల్లో నిలిచారు. శిల్పా శెట్టి ఆమె భర్త రాజ్ కుంద్రాలపై చీటింగ్ ఆరోపణలతో కేసు నమోదైంది. ముంబైకి చెందిన వ్యాపార వేత్త దీపక్ కొఠారి ఫిర్యాదు మేరకు జుహు పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. శిల్పా శెట్టి దంపతులు పెట్టుబడి పేరుతో తన నుంచి రూ. 60 కోట్ల డబ్బు తీసుకొని.. దానిని స్వంత వినియోగాల కోసం వాడుకున్నారని, తనను మోసం చేశారని దీపక్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కొఠారి ఫిర్యాదు మేరకు మోసపోయిన డబ్బు రూ. 10 కోట్లకు పైగా ఉండడంతో ఈ కేసును ఆర్థిక నేరాల విభాగానికి (EOW) ట్రాన్స్ఫర్ చేశారు జుహు పోలీసులు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతున్నట్లు సమాచారం. అయితే 2015లో దీపక్ కొఠారి అనే వ్యక్తి శిల్పాశెట్టి-రాజ్ కుంద్రాలకు ఒక ఏజెంట్ ద్వారా పరిచయమయ్యాడు. అప్పుడు శిల్పాశెట్టి ఆన్ లైన్ షాపింగ్ ప్లాట్ ఫార్మ్ 'బెస్ట్ డీల్ టీవీ' సంస్థకు డైరెక్టర్గా, 87% షేర్ హోల్డర్గా ఉన్నారు. కాగా, ఈ వ్యాపారాన్ని విస్తరించడానికి వారికి రూ. 75 కోట్ల లోన్ కావాల్సి వచ్చిందట. ఆ సమయంలో దీపక్.. శిల్పా శెట్టి దంపతులకు రూ. 60 కోట్లు పెట్టుబడిగా ఇవ్వగా.. ఇప్పుడు ఆ విషయంలోనే వారు తనను మోసం చేసినట్లు కేసు పెట్టాడు. అయితే కొఠారి ఆ రూ. 60 కోట్లు డబ్బును మూడు విడతలుగా ఇచ్చినట్లు తెలిపాడు. 2015 ఏప్రిల్లో మొదటి విడతగా రూ. 31.95 కోట్లు, ఆ తర్వాత 2015 జూలై నుంచి 2016 మార్చి మధ్యలో రూ. 28.54 కోట్లు బదిలీ చేసినట్లు తెలిపాడు. మొత్తం మీద, శిల్పా శెట్టి దంపతులకు రూ. 60.48 కోట్లు ఇచ్చాననిని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇది మాత్రమే కాకుండా స్టాంప్ డ్యూటీ కోసం అదనంగా రూ. 3.19 లక్షలు కూడా చెల్లించినట్లు చెప్పాడు. ఈ డబ్బుకు సంబంధించి 2016 ఏప్రిల్లో శిల్పాశెట్టి తనకు వ్యక్తిగత హామీ కూడా ఇచ్చారని పేర్కొన్నాడు. స్వయంగా తన డబ్బుకు గ్యారెంటీ ఇచ్చినట్లు కొఠారి పేర్కొన్నారు. కానీ కొన్ని నెలల తర్వాత, 2016 సెప్టెంబర్లో ఆమె కంపెనీ డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారని, ఆ తర్వాత కంపెనీ దివాలా తీసిందని, ఈ విషయాలేవీ బయటకు చెప్పకుండా ఉంచారని వివరించాడు. అప్పటినుంచి తన డబ్బును తిరిగి ఇవ్వమని పదేపదే అడిగినా, ఆ డబ్బు తిరిగి రాలేదని.. తనకు తెలియకుండానే కంపెనీపై రూ. 1.28 కోట్ల దివాలా కేసు కూడా నమోదైందని ఫిర్యాదులో తెలిపాడు. పెట్టుబడి కోసం ఇచ్చిన తన డబ్బులను వ్యక్తిగత ఖర్చులకు వాడుకొని తనను మోసం చేశారని ఆరోపించాడు.

# హాట్ ఫోజులతో కియారా అందాల ఆరబోత...





కియారా అద్వానీ హీరోయిన్గా నటించిన వార్ 2 మూవీ నేడు థియేటర్లలో రిలీజై మిక్సిడ్ టాక్ సంపాదించుకుంది. అయితే కియారా వైట్ డ్రెస్‌లో హాట్ ఫోజుల్లో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఈ ఫొటోలు వైరల్ కావడంతో సూపర్గా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. హాట్ ఫోజులతో కుర్రాళ్ల మతి పోగొడుతున్న ముద్దుగుమ్మ ఫొటోలునెట్టింట వైరల్ అవుతున్నాయి.



# వైట్ డ్రెస్‌లో నిధి మెరుపులు

యంగ్ బ్యూటీ నిధి అగర్వాల్ నెట్టింట లేటెస్ట్ ఫొటోలను షేర్ చేసింది. వైట్ డ్రెస్ నిధి అందాలు నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ఇటీవలే పవన్ కళ్యాణ్ సరసన 'హరిహరవీరమల్లు' సినిమాలో మెరిసింది నిధి. ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించనప్పటికీ.. ఈ ముద్దుగుమ్మ నటన, గ్లామర్ కి మంచి మార్కులు పడ్డాయి. 'కొల్లగొట్టినాదిరో' సాంగ్ లో నిధి గ్లామర్ డాన్స్, కాస్ట్యూమ్స్, ప్రేక్షకులను ఫిదా చేశాయి. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. తరచూ నెట్టింట తన లేటెస్ట్ ఫొటోలను షేర్ చేస్తుంటుంది. తాజాగా శారీ అండ్ వైట్ స్టైలిష్ క్రాప్ టాప్ లో స్టన్నింగ్ ఫొటో షూట్ షేర్ చేసింది. ఈ పిక్స్ చూసిన లైకుల వర్షం కురిపిస్తున్నారు. నెక్స్ట్ నిధి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన 'రాజాసాబ్'లో కనిపించనుంది. నిధి తెలుగులో సవ్యసాచి, మన్మధుడు, ఇస్మార్ట్ శంకర్ సినిమాల్లో నటించింది.



# స్వాతంత్ర్యోద్యమంలో బీబ్రా ప్రస్థానం

- ఆదరణలేక మరుగున పడుతున్న చరిత్ర
- తొలి జెండా ఆవిష్కరించింది ఇక్కడే
- స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర..

**దహెగాం, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని అతి మారు మూల జిల్లా కుమరం భీం ఆసిఫాబాద్. పోరాటాల ఖిల్లాగా సరిహద్దన పెద్దవాగు, ప్రాణహితలే సరిహద్దులుగా... పచ్చని పైర్ల మధ్య కళకళలాడే దహెగాం మండలంలోని అతి చిన్న గ్రామం బీబ్రా. ఈ గ్రామానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్నా ఆదరణ లేక నేడు బాహ్యాప్రపంచానిక తెలియకుండా పోతోంది. భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ రాష్ట్రం మాత్రం నిజాం సర్కార్ ఆధీనంలో ఉండడంతో స్వేచ్చను పొందలేక పోయారు. కానీ భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో బీబ్రా గ్రామంలో నిజాం పోలీసుస్టేషన్ ఉన్నప్పటికీ గ్రామానికి చెందిన బండ మల్లయ్య, గాండ్ల బాపు, తంగిపెల్లి జగ్గయ్య, తనుకు చంద్రయ్య, నాయికిని భీమయ్యతో పాటు మరికొందరు గ్రామస్థులు ఒక వైపు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరో వైపు స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్రను పోషించారు.

**అర్థరాత్రి జెండా ఆవిష్కరణ..**
దేశానికి స్వాతంత్ర్యం రాగానే స్థానిక నిజాం పోలీసు స్టేషన్ కు సమాచారం అందించింది. దీంతో స్థానిక స్వాతంత్ర్యోద్యమకారుడి ఇంటి వద్ద గ్రామం నడిఒడ్డున అప్పటికప్పుడు జెండా గద్దెను నిర్మించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అప్పటి నుంచి నేటి వరకు కూడా అదే చోట గ్రామంలో మొట్టమొదటి (ఆగస్టు 15, జనవరి 26)న జెండాను ఆవిష్కరించిన తరువాతనే వేరే చోట్లలో జెండాను ఆవిష్కరించడం ఈ గ్రామంలో అనవాయితీగా వస్తోంది. కాగా ఈ జాతీయ జెండాను మొదటగా మల్లయ్య ఆవిష్కరించగా నేడు ఆయన కుమారుడు సుదర్శన్ఆవిష్కరిస్తుండడం గమనార్హం.

**పెద్దవాగు ఒడ్డున.**
బీబ్రా గ్రామంలో నిజాం కాలంలో నిర్మించిన పోలీసు స్టేషన్ పెద్దవాగు ఒడ్డున విశాల ప్రదేశంలో నిర్మించారు. దీని నిర్మాణంలో ఇటుకలు, ఇనుప పట్టీలు పెద్ద పెద్ద రాళ్లతో పాటు డండు సున్నంతో నిర్మించడంతో నేటికీ దీని నిర్మాణం చెక్కు చెదరకుండా ఉంది. పెద్దవాగు వరదల కారణంగా దీనికి వేరే చోటికి మార్చినప్పటికీ మండల వ్యవస్థ ఏర్పడ్డాక దీనిని దహెగాంకు తరలించారు. అలాగే జాతీయ జెండా గద్దె విని యోగించిన కర్ర కూడా నేటికీ సజీవ సాక్ష్యాలుగా చరిత్రను గుర్తు చేస్తున్నాయి. కానీ గతెంతో ఘనంగా దేశ చరిత్ర పుటల్లో తమకంటూ ఓ పేరును లిఖించుకున్న బీబ్రా గ్రామం నేడు కళావిహీనంగా తయారైంది. బీబ్రా గ్రామంలో ఉన్న పోలీసు స్టేషన్ నేటి దహెగాం, భీమిని, కన్నెపల్లి, బె జ్జూరు, పెంచికలపేట తదితర మండలాలకు చెందిన సుమారు 100పైగా గామాలు ఈ పోలీసు స్టేషన్ పరిధిలో ఉండేవి. గ్రామంలో మార్వాడీలు, వైశ్యులు పెద్ద మొత్తంలో వస్త్ర, వ్యాపార రంగాలలో ఉండేవారు. ఈ గ్రామం విశాలంగా ఉండి గ్రామంలో వార సంత కూడా ఉండేది. దీంతో ఎలాంటి అవసరాలకైనా బీబ్రా గ్రామానికి నిత్యం చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు మంది వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగించేవారు. వ్యాపార కేంద్రంగా పేరు పొందింది. కాగజ్‌నగర్ పట్టణ శివారులో పెద్దవాగు రైల్వే వంతనను కూడా బీబ్రా బ్రిడ్జిగానే చెబుతుండడం గమనార్హం.



## ఎస్సారెస్పీలో 25 కేజీల చేప

**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లిన మత్స్య కార్మికుడు సాయినాథ్‌కు గురువారం 25 కేజీలమచ్చ చేప లభించినట్టు కార్మికుడు తెలిపారు. ఈ భారీ చేపను వలవేయగా పట్టుబడినట్టు ఆయన తెలిపారు. దీని విక్రయించేందుకు మార్కెట్‌కు తరలించగా ప్రజలు ఆ చేపలు ఆసక్తిగా తిలకించారు.

## కాగజ్‌నగర్‌లో ఆదివాసీ ర్యాలీ

**కాగజ్‌నగర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ ఆదివాసి దినోత్సవం ముగింపును పురస్కరించుకొని గురువారం ఆదివాసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బాలభారతి నుంచి ప్రారంభమై ప్రధాన వీధులకు సాగింది. వివిధ సంఘాల నాయకులు రాజన్న, ఆనంద్, శ్రీనివాస్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.




## గ్రామ గ్రామాన తిరంగా ర్యాలీ జరుపుకోవాలి

### హర్ ఘర్ తిరంగాలో ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ దేశాలకు మన భారత దేశం నాయకత్వం వహించే విధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం పయనిస్తోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ విజయవంతానికి సూచికగా గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో తిరంగా ర్యాలీ జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో గురువారం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, విద్యార్థులు పట్టణ ప్రముఖులతో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను చేత పట్టుకొని పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో దేశభక్తి చాటేల విద్యార్థిలు దేశ భక్తి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అంబేద్కర్ చౌక్‌లో ఎమ్మెల్యే



మాట్లాడుతూ... అపరేషన్ సిందూర్ తర్వాత ప్రపంచానికి భారతదేశ సైనిక శక్తి సామర్థ్యాన్ని చెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లాలా మున్నా, ప్రవీణ్, వేద వ్యాస్, దినేష్ మాటోలియా, ధోని జ్యోతి, ముకుందరావు, మహేందర్, కృష్ణ యాదవ్, మురళీధర్‌ఠాక్రే పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు



**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
రానున్న 24 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని గురువారం సాయంత్రం బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు సూచించారు. ప్రజలు వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్ళవద్దని కోరారు. వార్డులలో మాజీ కౌన్సిలర్లు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్ళవద్దని, నాళాలు, వాగులు ప్రవహిస్తున్న రహదారులు దాటవద్దన్నారు. చెట్ల కింద, పాడుబడ్డ భవనాల కింద ఉండవద్దని సూచించారు. కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని, చిత్తడిగా మారిన రహదారులపై వాహనాలను నెమ్మదిగా నడపాలని కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సీఐ శ్రీనివాసరావు ప్రజలను కోరారు.




## యూరియా కోసం పడిగాపులు

**చెన్నూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
యూరియా కోసం రైతులు కన్నెర్ర చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లోని పీఏసీఎస్ వద్ద ధర్నా చేయగా, బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. రైతులు ఎరువుల కోసం క్యూలైన్‌లో చెప్పులు పెట్టి గంటల తరబడి వేచి చూశారు. వందల మంది ధర్నా చేస్తే 260 మందికి యూరియా ఇవ్వడం ఏమిటని మండి పడుతూ ఆందోళనకు దిగారు. చెన్నూర్ సీఐ దేవేందర్, ఎస్ఐలు సుబ్బారావు, శ్యాం పటేల్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి ఎరువుల పంపకాన్ని ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేవల్లి మహేశ్, ఏడీఏ ప్రసాద్, ఏవో యామిని ఉన్నారు. భీమిని మండలం వెంకటాపూర్‌లో యూ రియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడం లేదని జై భీమ్ పరస్పర సహకార సంఘం ద్వారా 266 బస్తాలు వస్తే గ్రామంలో ఒక్కటి కూడా పంచి పెట్టలేదని రైతులు మండిపడ్డారు. పిచికారీ మందులను కొంటేనే యూరియా బస్తాలు ఇస్తామని చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్‌రావు చొరవ తీసుకుని గొడవ సద్దుమణిగించారు. రూ. 350 ఇస్తేనే బస్తా ఇస్తామంటూ సొసైటీ సభ్యులు చెప్పడంతో రైతులు వారితో వాగ్వాదానికి దిగారు. నిర్ణ యించిన ధరలకే యూరియాను విక్రయించా లని, లేదంటే చర్యలు తప్పవని ఏడీఏ సురేఖ తెలిపారు. ఏవో యమునదుర్గ ఉన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

**కాగజ్‌నగర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
చింతలమానేపల్లి మండలం దిందాకు చెందిన పోడు రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డాడానగర్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో చేపట్టారు. పోడు సమస్యను పరిష్కరించాలని దిందాకు చెందిన పోడు రైతులు గత పది రోజుల క్రితం కాలినడకన ఛలో హైదరాబాద్‌కు వెళ్లుతుండగా గురువారం హైదరాబాద్ సమీపంలో పోలీసులు అరెస్టు చేశారు. దిందాకు కాగజ్ నగర్ డాడానగర్ మీదుగా తరలిస్తుండగా, వీరికి న్యాయం చేయాలని వాహనాన్ని అడ్డుకొని రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబైన పరేడ్ మైదానం







**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానం ముస్తాబయింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఆదిలాబాద్‌కు చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పుష్పగుచ్చలను అందించి స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఎస్పీతో పాటు అధికారులతో ప్రభుత్వ సలహాదారుడు కాసేపు సమావేశమయ్యారు.







# పోడు భూముల రైతుల తరలింపు ఉద్రిక్తం

■ అదుపులోకి తీసుకుని పోలీసుస్టేషన్‌కు తరలింపు ■ వాహనాన్ని కాగజ్‌నగర్‌లో అడ్డుకున్న నాయకులు
■ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ, పలువురి నేతల అరెస్టు ■ కౌటాల పోలీస్ తస్టేషన్‌కు తరలింపు
■ ధర్నా.. రాస్తారోకో చేపట్టిన శ్రేణులు ■ ప్రవీణ్ కుమార్ అరెస్ట్.. రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

**కౌటాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

పోడు భూములు అటవీ అధికారులు తీసుకోకుండా తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు ఎనిమిది రోజులుగా పాదయాత్ర చేస్తున్న కుమరం భీం జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామస్థులను గురువారం పోలీసులు అల్వాల్ సమీపంలో అరెస్టు చేశారు. అరెస్టు చేసి గ్రామస్థులను స్వగ్రామానికి ప్రత్యేక బస్సుతో తరలిస్తుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కాగజ్‌నగర్ సమీపంలో పోడు రైతులను తీసుకువస్తున్న వాహనాన్ని అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు రోడ్డుపై బైఠాయించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని కౌటాల పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోడు రైతులను కొందరిని ఆసిఫాబాద్, వాంకిడి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రవీణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు కౌటాల పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. వాళ్లను పోలీసులు గేటు బయట నిలిపివేశారు. దీంతో పోలీస్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ వాగ్వాదానికి దిగారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కుమరం భీం చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. సాయంత్రం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పోలీసులు వదిలి పెట్టారు. మరో వైపు తమ ఊరి వాళ్లను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిన దిందా గ్రామస్థులు వాళ్ల దగ్గరకు వచ్చే ప్రయత్నం చేయగా పోలీసులు ముందు జాగ్రత్తగా వారిని గ్రామ పొలిమే రలో నిలిపి వేశారు. సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై నగేష్, కమలాకర్, విజయ్, సాగర్‌లు బందో బస్తు నిర్వహించారు. సాయంత్రం వరకు దిందా పోడు రైతుల విషయంలో పోలీసులు ఎటువంటి ప్రకటన చేయలేదు.

## పోడు రైతుల అరెస్ట్ పిరికిపంద చర్య..

### కాంగ్రెస్ సర్కార్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్






తమ పోడు భూములకు పట్టాలిచ్చి, అటవీ అధికారుల దౌర్జన్యాల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి దిందా గ్రామం నుండి హైదరాబాద్‌కు 400 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్తున్న పోడు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం పిరికిచర్య అని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటన్నారు. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా పోలీసులచే అరెస్టు చేయడం దారుణమన్నారు. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసిందని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని, రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ,రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని ఆర్ఎస్పీ వాపోయారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, దిందా గ్రామ బిసిలు భూముల గురించి అడిగితే మాత్రం అరెస్ట్ చేయడం, బిసిలకు మోసం చేయడం కాదా అని నిలదీశారు.

## ప్రవీణ్ కుమార్ అరెస్ట్.. స్పందించిన మాజీ మంత్రి హరీశ్‌రావు



కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అరెస్టులను గురువారం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కాగజ్‌నగర్ నుంచ సిర్పూర్ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి కౌటాలకు తరలిస్తుండగా పోలీసుల వాహనాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కౌటల వైపు తీసుకెళ్లినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నిరసన తెలుపుతున్న రైతులకు బీఆర్ఎస్ నేతలు మద్దతు తెలిపారు. కాగా,ఆర్ఎస్పీ అరెస్ట్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా? రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? అని నిలదీశారు. కౌటాలా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించిన ప్రవీణ్ కుమార్ సహా బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రవీణ్ కుమార్ అరెస్ట్..

## రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు



పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచినందుకు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా ఇతర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి, వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని పేర్కొన్నారు. పోడు రైతులను వేధించడం ఆపి, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని కేటీఆర్ మండిపడ్డారు.

రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిరసన, ధర్నాలు చేయలేదని శాంతియుతంగా వారి సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని, వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు. రైతులను ఇబ్బంది పెడుతున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల వెంట బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# బెల్లంపల్లి రోడ్లపై పశువుల సంచారం

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్లపై పశువుల సంచారంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతినిత్యం ఇరుకుగా ఉన్న రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతుంటే పశువుల సంచారం మరింత తలనొప్పిగా తయారయింది. పట్టణంలోని నెంబర్ 2 గ్రౌండ్, కాంటా చౌరస్తా, పాత బస్టాండ్ ప్రాంతాల్లో రాత్రి రహదారులపై ఆవులు, గేదెలు విచ్చలవిడిగా సంచరిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదు. రాత్రి సమయాల్లో రోడ్లమీద ఆవులు, గేదెలు పడుకొని ఉండటం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పశువుల సంచారం వల్ల పండుగలు, ప్రత్యేక దినాల్లో బెల్లంపల్లి రోడ్లపై ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టాలని బెల్లంపల్లి ప్రజలు కోరుతున్నారు.



## ఆదివాసీల భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తాండూర్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీల భూములు ఆక్రమించిన వారి పై అధికారులు చర్యలు తీసుకోవాలని ట్రైబల్ ఎన్జీవో సరి విజయ, ఆదివాసి మన్నేవార్ సంఘం మండల ప్రధా నకార్యదర్శి ఎలిగేటి రమేష్ డిమాండ్ చేశారు. తాండూర్ ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హాయంలో బో యపల్లి గ్రామ శివారులో 9 సర్వే నెంబర్‌లో ఒక ఎకరం చొప్పున బోయపల్లి గ్రామానికి చెందిన 21 మంది ఆది వాసీలకు భూ పంపిణీ కింద పట్టాలిచ్చారన్నారు. దాదాపు 18 సంవత్సరాల పాటు రైతులు భూములు సాగు చేసుకుని పంటలు పండించారు. గత సంవత్సరం బోయపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మిట్ట వేణు, రౌతు వెంకటేష్ నలిమెల రాజలింగు ఆదివాసీలకు ప్రభుత్వం ఇచ్చిన భూముల వద్దకు వచ్చి ఈ భూములు మావి అని, సాగు చేయొద్దని అడ్డుకొని ఆదివాసీలను బెదిరించి, భూ ములు ఆక్రమించుకొని పంటలు వేసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.



# మన ఎరువులు మహారాష్ట్రకు

- మంచిర్యాల, చెన్నూర్ కేంద్రంగా దందా
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మహారాష్ట్రకు తరలిస్తున్న ఎరువుల స్వాధీనం..

**కోటపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు నుంచి పొరుగున ఉన్న మహారాష్ట్రకు అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఎరువులను కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. చెన్నూరులోని లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణం నుంచి బొలెరో వాహనంలో డీఏపీ 32 బస్తాలు, 20-20 బస్తాలను మహారాష్ట్రకు తీసుకెళుతుండగా పట్టుకున్నట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ తెలిపారు. ఇలా ఉండగా.. అసలే ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుం టే మంచిర్యాల జిల్లాలో హోల్‌సేల్ వ్యాపారులు అందినకాడికి దం దుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయాధికారి భుక్య చత్రు నాయక్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ, అర్హులకు ఎరువులు అందజేయాలని ఆదేశిస్తున్నా హోల్‌సేల్ వ్యాపారులు అవేమీ పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంతోపాటు చెన్నూర్ కేంద్రంగా భారీ ఎరువుల దందా కొనసాగుతోంది. జిల్లా స్థాయి అధికారులు ఎంత కట్టడి చేయాలని చూసినా డివిజన్, మండల స్థాయి అధికారుల అండతో ఎరువులు ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు పెద్ద తరలుతోంది. మహారాష్ట్రకు మంచిర్యాల నుంచి చెన్నూర్, కోటపల్లి మండలాల మీదుగా ఎరువులు రవాణా అయ్యేవి. కానీ కొందరు వ్యాపారులు దొంగచాటుగా సుందరశాల, అన్నారం మీదుగా తరలిస్తున్నారు. అన్నారంలోని ఒక ప్రైవేటు డీలర్ పేరిట లేదా సుందరశాలలోని ఫర్టిలైజర్ దుకాణం పేరిట బిల్‌తో వచ్చి, సుందరశాల నుంచి చిన్న వాహనాల ద్వారా ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఎందుకంటే అన్నారం బ్యారేజ్ మీద నుంచి పెద్ద వాహనాలకు అనుమతి లేకపోవడంతో దందా రూట్‌ను మార్చి ఇలా చేస్తున్నారు. అయినా సంబంధిత అదికారులకు కనిపించకపోవడం శోచనీయం.

**ఎరువుల కోసం రైతుల తంటాలు...**
జిల్లాలో ఎరువుల కోసం రైతులు తంటాలు పడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు సైతం రైతులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా హోల్ సేల్ డీలర్ల మాయాజాలానికి ఏం చేయలేకపోతున్నారు. జిల్లాలోని అన్ని హోల్ సేల్ డీలర్ల నుంచి ఎరువులు ఎక్కడికి వెళుతున్నాయి.. అవి ఎవరికి చేరుతున్నాయో పరిశీలిస్తే ఈ దందా మొత్తం వెలుగులోకి రానుంది. మరోవైపు వ్యాపారులు రైతుల ఆధార్‌కార్డులతో డమ్మీ సేల్స్ చూపుతున్నారు. అధికారులు మాత్రం మహారాష్ట్రకు ఎరువులు తరలి వెళ్లకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నిఘా ఏర్పాటు చేశామని, అందులో భాగంగా తనిఖీలు చేస్తున్నామని, ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



# బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువు మృతి

## ఆసుపత్రి ఎదుట బాధితుల ఆందోళన

**బెల్లంపల్లి, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలానికి చెందిన కరణ్ తన భార్య సువర్ణ కు పురిటి నొప్పులు రావడంతో బుధవారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు నార్మల్ డెలివరీ చేస్తామని అడ్మిట్ చేసుకున్నారు. గురువారం ఉదయం శిశువు మృతి చెందిన వార్త తెలిసి బాలింతరాలు సువర్ణ భర్త కరణ్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే నవజాత శిశువు మృతి చెందిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. మంచిర్యాలకు రెఫర్ చేయాలని కోరినప్పటికీ వైద్యులు ఇక్కడే నార్మల్ డెలివరీ చేస్తామని చెప్పి మగ శిశువు మృతికి కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం స్కానింగ్ కూడా చేయలేదని మండిపడ్డారు. శిశువు మృతికి కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని ఆందోళన కొనసాగించారు.

# మహిళను మాటల్లో పెట్టి.. బంగారు గొలుసుతో పరార్

**లోకేశ్వరం, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
రోడ్డు పక్కన పశువులను మేపుతున్న మహిళను మాటల్లో దించి గుర్తు తెలియని దుండగుడు గురువారం సాయంత్రం బంగారు గొలుసు అపహరించుకు పోయిన సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్ ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వాస్తాపూర్ గ్రామానికి చెందిన మేకల యమున అబ్దుల్లాపూర్ వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన పశువులను మేపుతుండగా ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమెను మాటల్లో పెట్టి అదును చూసి ఆమె మెడలో నుంచి 20 గ్రాముల బంగారు గొలుసును తెంపుకొని పారిపోయినట్లు తెలిపారు. నిందితుని చిత్రాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయని బాధితురాలి భర్త ముత్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## దూసుకొచ్చిన మృత్యువు

# బస్సు ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం

### మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ఇటిక్యాలలో విషాదం



**లక్షెట్టిపేట, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు గేదెను ఢీకొని అదుపుతప్పి అదే వేగంతో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంను ఢీకొనగా ఇద్దరు యువకులు మృతి చెందారు. ప్రమాదంలో గేదె కూడా మృత్యువాత పడింది. జగిత్యాల జిల్లాలో రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, బస్సులోని ప్రయాణికుల కథనం ప్రకారం.. రాయపట్నం నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు జగిత్యాల జిల్లా వెల్గ టూరు మండలం స్తంభంపల్లి-పాశిగామ గ్రామాల మధ్య ఏడో నంబరు రాష్ట్ర రహదారిపై హరిత హోటల్ సమీపంలో రోడ్డు దాటుతున్న గేదెను ఢీకొంది. దీంతో వేగంగా ఉన్న బస్సు అదుపుతప్పింది. అదే సమయంలో ఎదురుగా మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ఇటిక్యాలకు చెందిన ముచ్చకుర్తి అనిల్(25), మేడి గణేష్ (24)లు వెల్గటూరు నుంచి రాయపట్నంవైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఢీకొంది. అనిల్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా తీవ్ర గాయాలపాలైన గణేష్‌ను 108 సిబ్బంది ధర్మపురి ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారానికి చెందిన తమ బంధువుల వివాహం ధర్మారంలోని జరగగా వీరిద్దరు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో ప్రమాదం చోటుచేసుకుంది. అనిల్ గతేడాది జరిగిన పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో కొలువు సాధించారు. ఆయన తల్లిదండ్రులు జీవనోపాధి కోసం ముంబయిలో ఉంటున్నారు. ప్రస్తుతం రామగుండం కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గణేష్ హైదరాబాద్‌లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరిద్దరూ సమీప బంధువులతోపాటు మంచి స్నేహితులు.

## అంతర్‌రాష్ట్ర పశువుల

# దొంగల ముఠా అరెస్ట్

### వివరాలు వెల్లడించిన ఎస్పీ జానకీ షర్మిల

**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలైన బాసర ముధోల్ కుభీర్ కుంటాల తానూర్ పరిసర ప్రాంతాల నుంచి పశువులను దొంగలించి మహారాష్ట్రకు తరలిస్తున్న అంతర్‌రాష్ట్ర పశువుల దొంగ రవాణా ముఠాను పట్టుకున్నట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెల్లడించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అవి మాట్లాడు తూ జిల్లా సరిహద్దు ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో పశువుల కొట్టాలు రోడ్లపై ఉన్న పశువులకు మత్తు మందు ఇచ్చి మహారాష్ట్రకు చెందిన దొంగల ముఠా సభ్యులు పశువులను దొంగలిస్తున్నట్టు తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీనిపై బైంసా ఎస్పీ అవినాష్ కుమార్ నిర్మల్ ఏఎస్‌పి రాకేష్ మీనా ఆధ్వర్యంలో పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఇటీవలి బాసర బిదిరెల్లి ముధోల్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పశువుల దొంగతనాలు జరగడంతో సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. పశువులకు డిమాండ్ ఉండడం రేట్లు పెరగడంతో సులభంగా దొంగిలించి అక్రమ రవాణా చేసేందుకు మహారా ష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన సయ్యద్ సోహెల్ అనే వ్యక్తి 40 మంది సభ్యులతో ఒక ముఠాగా ఏర్పడిందని తెలిపారు. ఈ ముఠాలో మహారాష్ట్ర బైంసా ప్రాంతంలోని కొందరు సభ్యులు రాత్రి సమయంలో నిఘా వేసి రోళ్ళు ఒంటరిగా ఉన్న పశుకొటాల్లో ఉన్న పశువులకు మత్తుమందు ఇంజక్షన్ ఇచ్చి ప్రత్యేక వాహనాలు మహారాష్ట్రకు తరలిస్తున్నట్టు తమకు తెలిసిందన్నారు. మహారాష్ట్రకు తరలిస్తున్న వాహనాలను గుర్తించి సీసీ కెమెరా ఆధారంగా వారి ని పట్టుకునేందుకు రెండు బృందాలుగా ఏర్పడి అన్వేషణ చేయడం జరిగిందన్నారు. తరలించిన పశువులను నాందేడ్ జిల్లాలో పశువుల గ్యారేజ్‌లో ఉంచి విక్రయించి ఆదాయం పొందే వారన్నారు. నాందేడ్ జిల్లా కేంద్ర బైంసా పట్టణానికి చెందిన షేక్ జహీర్ ఉమెన్ తో పాటు ముఠా సభ్యులైన ముర్తుజా ఎండి మహమ్మద్ సయ్యద్ అక్సర్ షేక్ ఉమెన్ షేక్ ఖలీద్ అనే సభ్యులు పోలీసుల రాకను గుర్తించి రాజస్థాన్ రాష్ట్రం కు పారిపోవడం జరిగిందన్నారు. వారి ఫోన్ సిగ్నల్ ఆధారంగా జిల్లా పోలీసు బృందాలు అక్కడికి వెళ్లి మూటల్లోని 9 మంది సభ్యులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి బుల్లోరా మహేంద్ర డిజైన్ 8 సెల్ ఫోన్లు 39,280 నగదు స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. రాజు అయూబ్ పరారీలో ఉన్నట్టు వెల్లడించారు. పశువులను దొంగలించి అక్రమంగా రవాణా చేస్తున్న నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గంజాయి కేసులో వ్యక్తి రిమాండ్

**నెన్నెల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
నెన్నెల పోలీస్ స్టేషన్ లో బుధవారం గంజాయి కేసులో అరెస్టు చేసిన మంచిర్యాల గజ్జరాగడి ప్రాంతానికి చెందిన పాల్తేపు ప్రణయ్(23) అనే వ్యక్తిని గురువారం రిమాండ్ చేసి జైలుకు పంపించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. గంజాయి సేవించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైనా గంజాయి అమ్మిన, సేవించిన తమకు సమాచారం అందించాలని ఎస్సై ప్రసాద్ కోరారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మంచిర్యాల, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**
హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఎస్సై స్వరూప్‌రాజ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కోటపల్లి మండలం దేవులవాడకు చెందిన నిట్టూరి శశిపాల్ (36) గురువారం ఉదయం ముల్కల్ల శివారులో నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో త్రీవగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించడంతో మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందాడు.

# కడెం ప్రాజెక్టుపై కలెక్టర్ ఫోకస్

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- నిరంతరం వరద నీటి ప్రవాహం గమనించాలి
- చేపల వేటకు అనుమతించవద్దు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..



**నిర్మల్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కడెం ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రాజెక్టు అధికారులు భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు మట్టాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదలని సూచించారు. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం, ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీరు, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న నీరు, దిగువకు వదులుతున్న నీటి వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గేట్లను ఎత్తవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే, ప్రాజెక్టు దిగువన ఉన్న అన్ని గ్రామాలను అప్రమత్తం చేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గేట్లను ఎత్తే ముందు ప్రజలకు తెలిసేలా పరిచేలా సైరన్ మోగించాలని సూచించారు. తప్పకుండా పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ప్రాజెక్టు సమీపంలోకి ప్రజలను, చేపలు పట్టే వారిని, రైతులను, పశుకాపరులను, సందర్శకులను, అనుమతించవద్దని అన్నారు. రాత్రి, పగలు అన్నివేళల అధికారులు, సిబ్బంది షిఫ్టులవారీగా ప్రాజెక్ట్ వద్ద ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో అలుగులు పారే ప్రదేశాలలో పోలీసు సిబ్బంది గస్తి కాయాలని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితులు ఎదురైతే ఎన్డిఆర్ఎఫ్ బృందం జిల్లాలో సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రాజెక్టు పవర్ హౌస్‌లో ఏర్పాటు చేసిన స్క్రీన్‌లో ప్రాజెక్టుపై అమర్చిన కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా గమనించారు. ప్రతిక్షణం ఈ కెమెరాల ద్వారా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరైనా వస్తున్నారేమో గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ ప్రభాకర్, డిఎఫ్ఓ నాగిని భాను, ఎస్ఈ వెంకట రాజేంద్రప్రసాద్, ఈఈ విటల్, డిఈఈలు నవీన్, వీరన్న, కె.గనేష్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# సుప్రీంకోర్టులో ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ఊరట

- కాంగ్రెస్ అభ్యర్థి శ్యాం నాయక్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం..
- న్యాయమే గెలిచింది ■ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ■ ఇది ప్రజల విజయం
- ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానుల సంబురాలు..

**ఆసిఫాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. 2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కోవ లక్ష్మి ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం పొందుపరిచారని, ఆమె ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్యాం నాయక్ నవంబర్ 2024లో సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌ను గురువారం సుప్రీం కోర్టులో జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ జరిపి కొట్టేసింది. జనవరి 6, 2024లో శ్యాం నాయక్ హైకోర్టును ఆశ్రయించగా, 2024 అక్టోబర్ 25న హైకోర్టు కోవలక్ష్మికి అనుకూలంగా తీర్పునిచ్చింది. దానిని సవాలు చేస్తూ శ్యాం నాయక్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

### న్యాయమే గెలిచింది : ఎమ్మెల్యే కోవ లక్ష్మి

తన ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీరా శ్యాం నాయక్ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసిందని, చివరికి న్యాయమే గెలిచిందని, ఇది ప్రజల విజయమని ఎమ్మెల్యే కోవ లక్ష్మి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో అన్యాయానికి స్థానం లేదని, న్యాయమే గెలుస్తుందని సుప్రీం కోర్టు నిరూపించిందన్నారు. పిటిషన్ కొట్టివేయడంతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఇంటికి భారీగా తరలి వచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఎమ్మెల్యేకి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



### బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు...

ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఎన్నిక చెల్లదంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజ్మీరా శ్యాం నాయక్ వేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ఇంటి ఎదుట సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి.. మిఠాయిలు తినిపించుకున్నారు. జైనూర్, తిర్యాణి, రెబ్బెనలో నాయకులు పటాకులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయాచోట్ల సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జాబోరే రవీందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావు, నాయకులు సందీప్, రాజు, నిస్సార్, వినోద్, గోపాల్, లక్ష్మణ్, శంకర్, మాజీ ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి భరద్వాజ్ పాల్గొన్నారు.



## ఉగ్రరూపం దాల్చిన
# ఖండాల జలపాతం

### పర్యాటకులకు నో ఎం
### బారికేడ్లు ఏర్పాటు చేసిన ఫారెస్ట్ సిబ్బంది

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల జలపాతం వద్దకు పర్యాటకులను అనుమతించడం లేదు. జలపాతం వద్ద ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి జలపాతానికి భారీగా వరద వస్తోంది. వాటర్‌ఫాల్ ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గురువారం పటణంలోని భూక్తాపూర్ కాలనీకి చెందిన మనోహర్ సింగ్ అనే యువకుడు గల్లంతైన విషయం విధితమే. దీంతో అధికారులు అలర్టయ్యారు. సందర్శనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేసి వస్తున్న వారిని వస్తున్నట్టే వెనక్కి పంపిస్తున్నారు. వాతావరణం అనుకూలించిన తర్వాత మళ్లీ అనుమతిస్తామని తెలిపారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఆదిలాబాద్, ఆగస్టు 14 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై ఇవాళ సెక్రటేరియట్ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సీఎస్ కె.రామకృష్ణారావుతో పాటు జిల్లా కలెక్టర్లు ఈ సమీక్షకు హాజరయ్యారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి ఆయా జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్న మంత్రి.. లోతట్టు, ముంపు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశించారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేసినట్లు తెలిపారు.